
నిజాం వ్యతిరేక
పోరాటకాలంలో
రజాకార్లు జరిపిన
రక్తపాతం



# కందిరీగలు


బోయ జంగయ్య

**ఊరు మధ్యనుండి రోడ్డు, అందువల్ల అక్కడ బస్సు ఆగింది. ఓ నడివయస్సు వ్యక్తి దిగగా, దూరం నుంచి ఓ యువకుడు ఎక్కడం కోసం పరుగెడుతున్నాడు. కాని అతను చేరేలోగా బస్సు కదిలింది.**

ఎప్పుడో గాని వచ్చే ఈ చిన్నబస్సు తప్పినందుకు మనస్సు ఉస్సూరుమంది. 'అరేయ్ యిటు రారా' అరుపులాంటి పిలుపుకు ఇద్దరు ఒకేసారి వెనక్కు చూసారు. ఆ ఇద్దరిదీ ఆ ఊరు కాదు. 'అరేఅ(' మళ్లీ అలాంటి పిలుపే. మొదట పిలచినతనే.

బస్సు దిగిన వ్యక్తి ఈ ఊరి గూర్చి పట్టణంలోనే విన్నాడు. గుండ్రాంపల్లెలో రజాకార్లు జనాన్ని నానా బాధలు పెడుతున్నారని, అతను విన్నట్టే రోడ్డుపక్కన రజాకార్లు, వాళ్ల చేతుల్లో తుపాకులు, కనబడితే కాల్చేస్తారట. అని గుర్తుకు రాగానే కడుపులో భయం, కళ్లల్లో బెదురు ఇక పరుగేపరుగు. "అబ్బేయ్ బాగ్తాహై" అంటూ తుపాకిని గురిపెట్టాడు. తుపాకి పేలింది. "అమ్మా" ఆర్తనాదం.

అది చూసిన యువకుడు నిర్ఘాంతపోయి,



# డాక్టర్ - డాక్టర్

డైట్ థెరపీ, మాగ్నటో థెరపీ, యోగా థెరపీ, ఆక్యుపంచర్‌లలాంటి ప్రకృతి సంబంధ వైద్య విధానాలకు సంబంధించిన సమస్యలు, సందేహాలకు ప్రముఖ ప్రకృతివైద్యనిపుణులు

డా॥ జి.గణేష్ బి.ఎన్.వై.ఎస్., ఎం.డి. జవాబులివ్వనున్నారు.

**మీ ప్రశ్నలు డాక్టర్-డాక్టర్, ఆంధ్రప్రభ సచిత్రవారపత్రిక, ఎక్స్‌ప్రెస్ సెంటర్, దోమల్ గూడ, హైదరాబాద్-29.**

పరుగెత్తితే తనకు అదేగతి పడుతుందేమోనని కదలకుండా నిలుచుకున్నాడు. ఎదురుగా రక్తపు మడుగులో గిలాగిలా కొట్టుకొంటున్న మనిషి. అతని చేతిలోని చేతిసంచి పక్కకు పడిపోయి అందులో నుండి అరటిపండ్లు, జిలేబిపొట్లాం, చిన్నపిల్లల కొత్త బట్టలు బయటకి చిందర వందరగా దొర్లినాయి. చుట్టుపక్కల వున్న ఏ ఊరు వెళ్లడానికి దిగాడో? ఈయన రాకకోసం భార్యాపిల్లలు ఎంత ఎదురు చూస్తున్నారో!

తుపాకిచప్పుడుకు చుట్టుపట్ల ఇళ్ల తలుపులు మూసుకున్నాయి. "అరేఁ - ఆఁ" మళ్లీ తుపాకివాని పిలుపు. మరికొందరు తుపాకులు ధరించి అక్కడక్కడ కందిరీగల్లా కదులుతూనే వున్నారు. యువకుడు చదువుకున్నవాడు, చంకలో సంచి. చేతులు జోడించి అతని వైపే చూస్తూ వెళ్లి ఎదురుగా నిలుచున్నాడే గాని భయంవల్లా వెన్నులోఏదో తన్నినట్టుగావుంది. "ఎవఁరానీవు" గుడ్లగూబ చూపు.

భయంతో నోరు పెకలలేదు.

"ఏ ఊరు?" ఎడమచేతి చూపుడువేలును తుపాకి గొట్టంలా కదిలిస్తూ అడిగాడు.

"మల్లారెడ్డిగూడెం" ఊపిరి బిగపెట్టి చెప్పాడు.

"చీకటోనివా, కాంగ్రేసోనివా? " చూపులో కసి మాటలో వెటకారం.

రెండూ కాదన్నట్టు తల అడ్డంగా వూపాడు.

"మీటింగుకు పోతున్నావురా" ఆరా తీసినట్టు అడిగాడు. లేదు అన్నట్టు తల ఆడించాడు.

"ఆ థైలీలో ఏమున్నది?' వెటకుక్కచూపు.

"బట్టలు, కాగితాలు" బిక్కుబిక్కుమంటూ చూస్తూ అన్నాడు.

"అంటే నీవు కవివారా" తలను కిందికి పైకి వూపుతూ అన్నాడు.

"కాదు టీచర్‌ను " అన్నాడు వినయపు చూపులతో.

" హ్హా..హ్హా.. టీచర్‌వా" అని తుపాకీని తన ఎదురుగా నిలబెట్టుకొని దానిమీద రెండు చేతులుంచి నవ్వాడు. అతని పదమీద బుల్లెట్ల రౌండ్స్ వున్న బెల్ట్, కళ్ల మీదకొస్తున్నవెంట్రుకలు. చెయ్యెత్తు నిండైన విగ్రహం, పేరు సయ్యద్‌మక్బూల్. గ్రామీణుల నాలుకపై ఆ పేరు 'సయ్యద్ మెగూల్'గా మారింది. నలభైపైనే వున్న మక్బూల్ చుట్టు పట్టు జనాలను నీళ్లు తాగనివ్వటం లేదు - నిద్దుర పోనివ్వటం లేదు. పగలు ముదురెండ, రాత్రి ఈదురుగాలి లాంటి మక్బూల్‌కు సర్కార్ అండదండలు, పోలీసుల తానతందాన. చీమలు పెట్టిన పుట్టలో పాము చేరినట్టు సాధుజనులు కట్టుకున్న సరాయిలో మక్బూల్ మకాం. చుట్టూరవున్న గ్రామాల దళితులు వంతులవారీగా వచ్చి చాకిరి చేస్తూ వుంటరు. చుట్టమై ఈ ఊరొచ్చి దయ్యమై కూర్చుండు.

"నీకు ఉర్దూ వస్తదిరా" కనుబొమ్మలను ముడి వేస్తూ అడిగాడు.

"ఏదో కొద్దికొద్దిగా" అన్నాడు నీళ్లనములుతు.

"నీకే కొద్దిగొస్తే పిల్లలల్కి ఏం జెపుతావ్" ఎగతాళిగా చూస్తూ.

'తెలుగు' కొంచెం నిబ్బరంగా అన్నాడు.

"అబ్బే తెలంగి, భేఁడంగి, నీ తేలంగి ఏవడ్కి కావాలె. అంటూ సంచిలో చేయివేసి కాగితాలను లాక్కున్నాడు. అప్పుడు చేతిలోని సంచి జారికింద పడగా అందులోనుండి సద్దరొట్టెల మడతపక్కకు పడ్డది. వాటిని అందుకోవడానికి వంగిన యువకుని వెన్నుమీద పడ్డ తుపాకి మడమ దెబ్బకు అట్లనే భూమిమీద బోర్ల పడిపోయాడు.

'లే, భే ..లే. గీ ఫర్మాణ నిజాం సర్కారుదే.'

"అవును అన్నట్టు తలాడిస్తూ సంచీని సరుదుకుంటూ లేచాడు.

"మాదేమో ఉకుమత్, మీకేమో నౌకర్లు" కనుబొమ్మలెగరేస్తూ అన్నాడు. బిత్తరపోయి చూస్తున్నాడు టీచర్.

'తనఖా నిజాం సర్కారుది జెప్పేది తెలంగి' పెదాలను బిగపట్టి వదులుతూ అన్నాడు.

"ఇగ ఉర్కిపో" ఎడమచేతితో సైగ చేసాడు.

"నా ఆర్డరు కాగితం"

"రయినేదేరే"

"ఈరోజు జాయిన్‌కాకపోతే నౌకర్ పోతది" ఆతురత..

"పోనీ నీబదులు ఇంకొకరు జేస్తరు" నింపాదిగా.

"అట్ల వీలుండదు. ఎవర్కి ఉద్యోగంవస్తే వాళ్లే అనే లోపే.."

"గదంతా మేం జూస్కుంటాం పో" తానే నిజాం తరపు అధికారిలా అన్నాడు.

"మేం పేదోళ్లం, పదేండ్లు చదివితే ఈ నౌకరొచ్చింది నా కాగితం నాకిచ్చేయండి" భయం భయంగా అడిగాడు.

"ఇయ్యకుంటే" కళ్లను ఓసారి మూసి తెరుస్తూ అన్నాడు.

"నీ కాళ్లు పట్టుకుంటా యిచ్చేయండి" అంటూ కాళ్లమీద పడ్డాడు. నహీ అంటూ కారణం లేకుండా తన్నాడు, కందిరీగ కాటేసినట్టు.

కందిరీగ మనిషిని ఎందుకు కాటేస్తుందో యింతవరకు తెలియదు.

చేతులు జోడించి.."నా కాగితం నాకిచ్చేయండి." అంటూ బతిమలాడాడు.

"వుట్ సాలె" అంటూ కాగితాన్ని మడిచి పట్టుకున్నాడు. ఆతురతగా దోసిలి పట్టి నిలుచున్నాడు టీచర్.

'పో..భే' అంటూ కాగితాన్ని తిరిగి యిచ్చేశాడు.

యువకుడు కొంతదూరం వెనక్కు వెనక్కు నడిచి ఆ తరువాత రోడ్డువైపు మళ్ళీ చావు తప్పినందుకు చంకలోని సంచీని చేతిలోనికి మార్చుకుని భయాన్ని వొదులుతూ ఓ నిట్టూర్పు విడిచాడు.

'ధన్' మన్న శబ్దం. వీపులోనుండి దూసుకొచ్చిన తూటా కడుపులోనుండి బయటికి వెళ్లిపోయింది. రెప్పపాటులో తన రక్తంతో తానే తడిసినట్టు గ్రహించి నేలమీద వంగుతూ సంచీని కడుపుకు అదిమిపట్టుకున్నాడు. మరోసారి తుపాకి పేలింది. 'అమ్మా' అంటూ నేలకొరిగాడు. చిన్న

గున్నప్పుడే భర్త పోగా కొడుకును పెంచి పెద్దచేస్తే ఈ రోజు నలుగురికి పాఠాలు చెప్పే బడిపంతులు అయ్యాడు. కష్టం ఫలించిందని కంటనీటితో తెల్లవారుఝామున సాగనంపిన తల్లికి 'అమ్మా' అన్న ఆఖరిపిలుపు వినబడుతుందా?

* * *

పట్టపగలు రోడ్డునుండి ఊళ్లోకి వచ్చే బండ్ల బాటన ఓ లారీ పరుగెత్తుకొచ్చింది. లారీనిండా రజాకార్లు, మిడతలగుంపు పంటచేనుమీద వాలి నట్టు ఊరుమీద పడ్డారు. ఊరు ఉలిక్కిపడి అతలా కుతలం అయ్యింది. కుక్కల అరుపులు, పందుల పరుగులు! ఎందుకో పందులను చూడగానే తుపాకులను పేల్చగ ఎక్కడివి అక్కడే ప్రాణాలు వదులుతుంటే చూసిన కుక్కలు బెదిరి వెనక్కు వెనక్కు పరుగెత్తి సందుల్లో గొందుల్లో నక్కినయి.

"హం మారో" మక్బూల్ అరుపు, అది విని ఇళ్లు వదిలి చంకన చంటిపిల్లతో, ఎడపిల్లలను ఈడ్చుకుంటూ ఆడవాళ్లు పరుగెత్తుతుంటె వెనకాల వాళ్ల మగవాళ్లు, స్త్రీల నగలు గుంజాకోగ చెవులు తెగి కొందరు, చేతులు తెగి కొందరు, ఏడ్పులు పెడబొబ్బలు...చివరికి పుస్తెలను కూడా వదలలేదు.

ఈ బీభత్సాన్ని చూసిన జనం చెట్టుకొకడు పుట్టకొకడు పారిపోతున్నాడే తప్ప ఎవరూ ఎదురు తిరగడం లేదు. పొగపెడితే తేనెటీగల తెట్టెను వదిలి పోయినట్టు తుపాకులు పేలుతుంటే జనం ఊరొదిలి పోయారు.

"భాగ్గయే సాలే, ఘరోంకో లూటో" తలుపులు ఇరగతన్నగ గొళ్లాలు తెగిపోయినయి. పెట్టెలను బయటపడవేశారు. బట్టలను పారవేశారు. పప్పుధాన్యాన్ని దంపుడుబియ్యాన్ని మూటలు కట్టి లారీలో వేసుకున్నారు. పారిపోలేని ముదుసలి వాళ్లను చావడి దగ్గర్కి చేర్చి ....

"ఈ ఊరంతా దొంగసాలేగాండ్లే! అటు చీకటోళ్లు, ఇటు కాంగ్రెసోల్లు మిలాకత్ అయి నిజాం ఉకుమత్ పడగొట్టాలని చూస్తుండ్రు. నయి చెలేగ. కబర్‌దార్ అట్ల జేస్తే ఈ ఊరును ఖబరస్తా జేస్తం. ఖాశింరజ్వీ పేరు యిన్నారు గదా 'హల్ హజ్రత్' " అని గొంతెత్తి అరిచాడు మక్బూల్.

"జిందాబాద్" అనుచరులు.

"తఖ్త్ ఔర్ తాజ్"

"సలామత్ రహేగ"అనుచరులు.

ఈ లోపల కొందరు వెళ్లి ఇండ్లకు నిప్పు పెట్టారు. నిప్పుకు గాలి తోడైంది. లారి మళ్లీ వచ్చిన దారిన పరిగెత్తుతూ దుమ్ము లేపింది. నీరు బొగ్గుతో నడిచేలారీ కాబట్టి శబ్దం ఎక్కువ. దాని శబ్దానికి బాటెమ్మట మేస్తున్న పశువులు బెదిరి చూస్తున్నాయి. ఆవులు, వెనక తోకలను లేపుకుని అరుస్తు పరిగెత్తుతున్న దూడలు....

మక్బూల్ దృష్టి వాటిమీద పడగానే లారీని ఆపి, బలిసిన లేగదూడను అందుకొని లారీలో వేసుకున్నారు. అటూ ఇటూ తారాడుతూ 'అంబా' అని అరుస్తూ ఆవులు......

ఊళ్లో యింకా మంటలులేస్తునే ఉన్నయి. ఆర్పుకోవలసినవారంతా అడివి పాలైనారు.

* * *

మధ్యరాత్రి చిమ్మచీకటి. అందరు ఆదమరిచి నిద్రిస్తున్న వేళ. ఒక్కసారే తుపాకీ పేలింది.

'అమ్మా!' అంటై ఓ స్త్రీ అరుపు. పక్కమ్మటే పడుకున్న మనిషి కిందికి దొర్లాడు. కాపలావాళ్లు తుపాకుల ట్రిగ్గర్లపై వేళ్లుంచి లేచి నిలుచున్నారు. పడుకున్న వాళ్లు లేచి కందీళ్ల బత్తీలను పెంచారు. వెనక ఏదో పడిపోయిన శబ్దం. ఆ తరువాత మనుషులు పరుగెత్తుతున్న అలికిడి. మంచంమీది స్త్రీ రెండుసార్లు మాత్రమే మూలిగింది. అది గమనించిన మంచంకింది మనిషి లేచి బయటికి పరుగెత్తుకొచ్చి "భాగో ......భాగో" ఆందోళనతో కూడిన అరుపు.

ప్రహరీగోడ గేటు తెరుచుకుంది.

"చోడ్నా నహీం పకడో" అదే అరుపులాంటి శబ్దం.

కాపలాదారులు నాలుగువైపుల పరుగెత్తారు. వాళ్లతోపాటు అక్కడున్న మిగతావాళ్లు పరుగెత్తారు. గాలికి కందీళ్లు ఆరిపోతూవుంటే మళ్లిమళ్లి వెలిగించుకుంటున్నారు. కందీళ్లవెలుగులో కందీళ్లు పట్టుకున్నవాళ్లు కనిపించినట్టు పరుగెత్తే వాళ్లు కనిపించరు. ఊరంతా వెతికారు. ఊరి బయట చూశారు. అందరు తిరిగొచ్చి మక్బూల్ తిట్లను భరిస్తూ నిలుచున్నారు.

పొద్దున్నే చుట్టువున్న పూళ్లమీద పడి అనుమానమొచ్చిన ప్రతివాణ్నీ పట్టుక రమ్మన్నారు. పోలీసులు, రజాకార్లు కలిసి మధ్యాహ్నం వరకు ముప్పై మందిని ఈడ్చుకొచ్చారు. రోడ్డు పక్కమ్మటే పెద్దబావి దగ్గర వరసగా నిలుచోబెట్టారు. తన భార్యను పొట్టనపెట్టుకున్నదెవరో చెప్పమన్నాడు. తన మీద ఈహత్యాప్రయత్నం ఎవరు తలపెట్టారో చెప్పమన్నాడు.

తమకు ఏం తెలియదు అన్నట్టు చూస్తు నిలుచున్నారు.

"జెప్పకుంటే సావు తప్పదు" గద్దించాడు.

ఎవరు నోరు విప్పలేదు. ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని ఏ తుపాకి ఎపుడు పేలుతుందో అని మధ్యమధ్యన వాటివైపే చూస్తువున్నారు. వాళ్లంతా కాయకష్టం చేసుకుని బతికే కూలినాలీజనం.

"భోల్ సాలే భోల్" అంటు గుడ్లురిమి చూశాడు. పండ్లు పటపట కొరికాడు. అసలు ఆసంగతే తెలియని అమాయకులు. అడిగేది అర్థంకాక చెప్పేందుకు జవాబులేక ప్రాణాల్ని బిగపట్టుకొని చూస్తున్నారు. అందరి గొంతుల్లో తడారిపోయింది.


"నహీం బోల్తా"

"జెప్పండిరా లేకపోతే కుక్కచావు ఛస్తారు" అన్నాడు పోలీసాఫీసరు రెడ్డి!

"ఏ సబ్ ఖాతిల్ హై" అంటు అరిచాడు.

"అంతే" అని ఆమోదముద్ర వేసాడు తాలూక్‌దార్ రావుగారు.

"జలావో సబ్కో"



# మగాళ్లలో నీకు నచ్చనిదేమిటి?



**కుమారి:** ముఖ్యంగా చెప్పాలంటే, మేం ఇద్దరం స్కూటర్ మీద వెళ్లేటప్పుడు దారి తెలియకపోయినా తప్పుదారిన పడి కనీసం ముప్పై మైళ్లు వెళ్లేవరకూ ఎటు వెళ్లాలో అడక్కపోవడం.

**ప్రమద:** ఏమిటా...సర్‌ప్రైజ్ గిఫ్ట్ అంటూ నా సైజుకంటే రెండంగుళాల పెద్ద సైజు బ్రా తేవడం!

**శ్రీమతి:** మా ఆయన సంగతికొస్తే, వంటలో సాయం చేస్తానంటూ తయారై బంగాళదుంపలు వేపుడు చేయడం, ఆ భాగ్యానికి ముప్పై గిన్నెలు చేయడం.

**ప్రమద:** ఇంకోటి చెప్తా. ప్రేమ వ్యక్తీకరించడానికి పక్కమీదకు లాక్కెళ్లడమొకటే మార్గం అను కుంటాడుగానీ. పూలు పట్టుకురావడంలాంటి మార్గాల గురించి ఆలోచించనే ఆలోచించకపోవడం.

**భామ:** అప్పుడే తీసిన సాక్సులు వాషింగ్ మెషిన్‌లో మామూలుగా పడేయచ్చుగా! వాటిని ఉండ చుట్టి అరచేతిని బాట్‌గా చేసి మెషిన్‌లోకి కొట్టబోవడం, సరిగ్గా కొట్టలేక మళ్లీ మళ్లీ ట్రై చేయడం.

**యువతి:** పిక్నిక్‌కి వెళుతున్నామని చెప్పి దానికి తగ్గ డ్రెస్ వేసుకున్నాక, దారిలో 'పెళ్లి ఎటెండ్ అవుదాంరా!' అనడం.

**శ్రీమతి:** నువ్విలా లావుగా ఉంటేనే నా కిష్టం అంటూనే పక్కింట్లో కనబడే సన్నపాటి అమ్మాయిలను ఆబగా చూడడం.

- శిల్ప

గన్ నిప్పులు కక్కింది.

"అమ్మా,అయ్యా" అన్న ఆర్తనాదాలే! దిక్కులు పిక్కటిల్లే అరుపులు! తెరచివున్న కళ్లు చూస్తున్నట్టుగ వుండి శరీరాలు నెత్తురుచిమ్మగ అక్కడంతా రక్తపుమడుగైంది. వరుసగా ఒక్కొక్కరు బావి బొందలో వెలికిల పడిపోగ, కొందరు పక్కన పడి కాళ్లుచేతులు కొట్టుకుంటు మూలుగుతు వుంటె రజాకారులు వెళ్లి బావిలోకి పడతన్నుతు వున్నారు. బావిలో తుదిశ్వాసల చప్పుళ్లు ఎవరు వింటరు! ఆ తరువాత కట్టెలను కాలిబండ్లను పడవేసి నిప్పు పెట్టారు.

ఊరు ఊరంతా శ్మశానవాటిక!

దశదిశల మనిషి కాలుతున్న కమురువాసన!

మైళ్ల కొలది విషాదపు పొగలు, కన్నీటి కాలువలు!!

* * *

తెల్లతెల్లవారంగ-------

కాలుకొద్ది పరుగెత్తిన దళం ఓ గుట్టకు చేరారు. వాడు బతికిపోయిండు మనలను వొదలడని అంగలార్చుతున్నప్పుడు.....

రాత్రి జరిగిన సంఘటన కళ్ల ముందు కొచ్చింది.

ఇద్దరు రెండు నిచ్చెనలను ప్రహరీగోడ కుంచి కదలకుండ పట్టుకున్నారు. మరో ఇద్దరు నిచ్చెనలపై మెట్టుకు తాడు కట్టి ఆపదొస్తే మనిషితో ఉన్న నిచ్చెనను వెనక్కు గుంజడానికి నిలుచున్నారు. నిచ్చెనలను ఎక్కి నిలుచున్న వ్యక్తులకు తూటాలను నింపిన తుపాకులను అందివ్వడానికి మరో యిద్దరు నిలుచున్నారు. కాపలావాళ్లను కనిపెడుతూ మరో యిద్దరు. అందరు కలిసి పదిమంది అదే గుండ్రాంపల్లికి చెందిన బక్కయ్య వాళ్లలో ఒకడు. ఏం చెయ్యాలో ఎలా చేయాలో ఎవరెవరు ఏ పని చేయాలో ముందే అనుకున్నట్టుగా పలివెల గ్రామనివాసి గుర్నాథరెడ్డి నాయకత్వంలో చాలా కట్టుదిట్టంగానే అమలు పరిచారు. అయినా గురి తప్పింది. పొద్దుగూకేవరకు గుట్టమీద వుండి చుట్టూ కనిపెడుతూ కూర్చున్నారు. ఆకలి దూపను ఆపుకున్నారు. పొద్దు బరెడుంది. చీకటి పడకముందే ఏదన్న ఊరు చేరాలని గుట్టను దిగి గుండ్ల చాటున నిలుచున్నారు.

ఎక్కడినుండో సన్నగ ఓ పాట, అటువైపు చెవులు రిక్కించి వింటూన్నరు.. అడవినుండి ఊళ్లోకి వెళుతున్న పశువులు వాటిని కాసే పిలగాళ్ల. ఒకడు దున్నపోతు మీద కూర్చోని గొంతెత్తి పాట పాడుతు, దానికనుగుణంగా తాను తినే రాతెండి గిన్నెపై దరువేస్తున్నాడు. దగ్గర అవుతున్న కొద్ది పాటలోని పదాలు వినపడుతున్నాయి.

"బండెనక బండి కట్టి / పదహారు బండ్లు కట్టి / ఏ బండ్ల వస్తవు కొడుకో నైజాము సర్కారోడా'

ఆ పాట పాడితే పట్టుకపోతరన్న విషయం ఆ పాడే బాలునికి తెలీదు. అది నిషేధించబడిన పాట అయినా ఆ పాట తెలంగాణా గాలితరంగాలలో ప్రతిధ్వనిస్తూ, వాగుల్లో వరదలుగా పారుతుంది. ఈ పాటే జనంచేత తపాకులను పట్టించింది. ఈ పాటె నడికట్టున ఉన్న కొడవళ్లను పిడికిల్లోకి తెచ్చింది. పూర్తి పాట విని ఆ పాటను అల్లిన 'యాదగిరి' గుర్తుకు రాగానే తమ కర్తవ్యం గుర్తుకొచ్చింది. అందరు అక్కడి నుండి కదులుతు కనుసైగలు చేసుకుని ఒకరు వెళ్లిన వైపు మరొకరు వెళ్లకుండ తలో వైపు ఎవరికి అనుమానం రాకుండా సహజరీతుల్లో మౌనంగ నడిచారు.

ఆ తరువాత ఊరూర నిప్పురాజుకుంది!

ఆయుధాలు పదునెక్కుతూన్నయి!

తెలంగాణా అంతట పోరాటం ముమ్మరమైంది. ఎవరి చేతిలో చూసినా ఏదో ఓ ఆయుధమే!

" దెబ్బకు దెబ్బ!

రాజుకుంటున్న పొగకు ఊపిరాడక కందిరీగల తెట్టె కదిలిపోయింది.